## బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ నీటిలో వదులుతున్న దృశ్యం

నందిపేట్,అక్టోబర్ 8 (ప్రభ న్యూస్)

నందిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో: డాక్టర్ ప్రవీణ్, దేవానంద్, పద్మావతి, మండల ఆరోగ్య కార్యకర్తలు, స్టాఫ్ నర్సులు, ఆశా సిబ్బంది, పీహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## అంతిరెడ్డి రాజారెడ్డి ఘన సన్మానం



గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రెంజల్,అక్టోబర్ 8,ప్రభన్యూస్

ఇటీవలే గ్రంథాలయ చైర్మన్గా నియమితులైన అంజిరెడ్డి రాజారెడ్డికి మంగళవారం ఘనంగా సన్మానించారు. శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించారు. ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి, గ్రంథాలయాలుగా ఏర్పాటుచేసి మారుమూల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాము. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కార్తిక యాదవ్, ప్రధాన కార్యదర్శి గైని కిరణ్, సోషల్ మీడియా కన్వీనర్ లోక కృష్ణ,యువజన కాంగ్రెస్ నాయకులు గైని శివకుమార్, సురేష్, శ్రీకాంత్, మధుకృష్ణ ఉన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



ఇసుక ట్రాక్టర్‌లు పట్టుకున్న రెవెన్యూ అధికారులు

బోధన్‌అక్టోబర్ 8(అక్టోబర్ ప్రభ న్యూస్)

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్ లను బోధన్ మండలం లోని నాగన్ పల్లి వద్ద రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మందర్న మంజీర పరివాహక ప్రాంతం నుంచి ఇసుక తరలిస్తుండగా బోధన్ రెవెన్యూ అధికారుల పట్టుకొని పోలీసు స్టేషన్ కు తరలించారు.

# నగర అభివృద్ధికి కృషి

– అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్‌ప్రతినిధి అక్టోబర్ 7 (ప్రభ న్యూస్)



నిజామాబాద్ నగరంలోని డివిజన్ లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనా రాయణ తెలిపారు. మంగళ వారం 36,43 వ డివిజన్ లో నిర్వహించిన సీసీ రోడ్డు ,డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ, నగర మేయర్ నీతు%ఒ%కిరణ్ హాజరై భూమి పూజా చేసి పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా నగరంలోని కంటేశ్వర్ బ్యాంకు కాలనీలో రూ. 10– లక్షల నిధులతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని, 36 వ డివిజన్ రావోజీ సం ఘం స్కూల్ వద్ద, 43వ డివిజన్ సుభాష్ నగర్ లో సీసీ రోడ్డు పనులను ప్రారం భించారు. జనరల్ ఫండ్ కింద ప్రతి డివిజన్ కు రూ.10 లక్షలు మంజూరయ్యా య న్నారు.నగర అభివృద్ధికి, సుందరికరణకు తగిన నిధు లు విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరడం జరిగిం దని అన్నారు. గతంలో ఇం చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు,ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి కూడా నియోజకవ ర్గంలో పలు అభివృద్ధి కార్య క్రమాలకు సంబందించిన పనులకై స్పెషల్ ఫండ్ 100 కోట్ల నిధులు మంజూరు చేయాలనీ వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు..

ముఖ్యమంత్రి రేవంత్ తెలం గాణలో అన్ని నియోజక వర్గల అభివృద్ధికి కృషి చేయాలనీ పక్షపాతంగా కొడంగల్, ఖమ్మం, నల్గొండ కాకుండా నిజామాబాదు పైన కూడా దృష్టి పెట్టాలని సూచించారు. నగరంలో అభి వృద్ధి కార్యక్రమాలకు డివిజ న్ కి మరో 10 లక్షలు విడు దల చేయాలనీ ముస్సిపల్ కమిషనర్ కి, ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమం లో స్థానిక 36 వ డివిజన్ కార్పోరేటర్ మాస్టర్ శంకర్, 43 వ డివిజన్ కార్పొరేటర్ గోపిడి స్రవంతి రెడ్డి ము న్సిపల్ అధికారులు, సిబ్బం ది, స్థానిక బీజేపీ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# హర్యానాలో బీజేపీ గెలుపుపై సంబురాలు

నిజామాబాద్‌ప్రతినిధి అక్టోబర్ 8 (ప్రభ న్యూస్)



హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వెలువడిన ఫలితాల్లో భారతీ య జనతా పార్టీ ప్రభంజనం సృష్టించడం జరిగింది. బిజెపి విజయంపై న్యాయవాదులు నిజామాబాద్ జిల్లా కోర్టు ఎదుట టపాకాయలు కాల్చి , స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్ మాట్లాడు తూ నరేంద్ర మోడీ నాయక త్వంలో భారతీయ జనతా పార్టీ దేశంలో అన్ని రాష్ట్రాలు విజయ డంబికా మోగిస్తుం దన్నారు. హర్యానాలో గత పది సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ చేసినటువంటి అభివృద్ధి పట్ల ప్రజలు విశ్వాసనీయ తతో, అభివృద్ధి పట్ల ఆకాంక్షతో, దేశ భద్రత, దేశ సమ గ్రత కై అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. అందరి అంచ నాలకు మించి భారతీయ జనతా పార్టీని గెలిపిం చడం జరిగిందని తెలియజేశారు. ఎగ్జిట్ పోల్స్ సర్వే లను తలకిందులు చేస్తూ అక్కడి ప్రజలు బిజెపి ప్రభుత్వానికి పట్టడం పై ఆనందం వ్యక్తం చేశారు. బిజెపి నీ గెలిపించిన హర్యానా ప్రజలకు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ కార్యదర్శి బిట్ల రవి బీజే వైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, వసంతరావు రాజు,మాణిక్ రాజు,చిన్న నాయక్, వెంకటేష్ , అరేటి నారాయణ, శ్రీమాన్ ,రవి తదితర న్యాయవాదులు ఈ సంబరాలో పాల్గొన్నారు.

# జీవన గమనాన్ని తెలిపేది భగవద్గీత

నిజామాబాద్‌ప్రతినిధి అక్టోబర్ 7 (ప్రభ న్యూస్)

మనుషుల జీవన విధానాన్ని, గమనాన్ని తెలిపేది భగవద్గీత అని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు.శ్రీతుల్జా భవా నీ మాతా మందిరంలో పూజ లు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు పొలాస సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభే దార్ తో కలిసి జగన్ ను శాలువాతో సత్కరించి, భగవద్గీతను బహుకరిం చారు. అనంతరం జగన్ మాట్లాడారు.గీతను అర్జు నుడికే కాక సమస్త మాన వాళికి శ్రీకృష్ణ పరమాత్ముడు బోధించిన,అందించిన మహొపదేశమని తెలిపారు. మానవ జననం,మరణం మధ్య మనుషులు జీవించే జీవన గమనం సమాజానికి ఆధ్యాత్మికతను నేర్పిందని అన్నారు.ధర్మం, న్యాయం సమపాళ్లలో ఉంటేనే మాన వసమాజ ఉన్నతి కొనసాగు తుందని గీతసారం లో విశిష్టత అని జగన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ ప్రతినిధులు నరేష్ రెడ్డి బలరాం ప్రమోద్ న్యాయవాదులు పిల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు



## ముగిసిన చెస్ టోర్నమెంట్

భీమ్‌గల్ రూరల్,
అక్టోబర్ 8 ప్రభ న్యూస్

భీమ్‌గల్ మండలంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన చేస్ టోర్నమెంట్ ముగిసింది.నిజామాబాద్ ప్రాంతానికి చెందిన మోహన్ కి మొదటి బహుమతి గా 5 వేలు, రెండవ బహుమతి రాజా గౌడ్ 2 వేలు అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షఫీ,బాబాపూర్ మాజీ ఎంపీటీసీ సుర్జిల్ లు మాట్లాడుతూ. చెస్ పోటీలు ఆడడం భీమ్‌గల్ మండలం మొదటిసారి పోటీలు నిర్వహించామని తెలియగానే 50 టీం లు ముందుకు వచ్చి చేస్ ఆడడం చాలా సంతోషమని అన్నారు.అలాగే. చేస్ పోటీలలో మెదడుకు పదును పెరుగు తుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు తో పాటు బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రణీత్, రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఇంటింటికి బీజేపీ సభ్యత్వ నమోదు

బోధన్‌టౌన్, అక్టోబర్ 8 (ప్రభ న్యూస్)



బోధన్‌పట్టణంలో బీజేపీ సభ్యత్వ నమోదు

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బోధన్ పట్టణం లో చురుకుగా సాగుతుంది. మంగళ వారం పట్టణం లో ఇంటింటికీ కార్యకర్తలు వెళ్లి పార్టీ కార్యక్రమాలను వివరిస్తున్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరు శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రధాన మంత్రి మోడి నేతృత్వం లో దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి వీలుగా కృషి చేస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమం లో బోధన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వినోద్, బిజెపి నాయకులు పవన్ బోదు శ్రీనివాస్, ప్రకాష్ ఉప్పరి కళ్యాణ్ తది తరులు పాల్గొన్నారు.

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 23.10.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942511701 | బానాల శ్రీకాంత్ | తండ్రి బానాల మధు | 3-39, డెమీ పెద్ద డెమీ, తాడ్వాయి మండలం, నిజామాబాద్, కామారెడ్డి, తెలంగాణ -503120 | 24/05/2024 | 1123294.56 |
| జూబ్లీహిల్స్ | 103942511991 | బానాల శ్రీకాంత్ | తండ్రి బానాల మధు | 3-39, డెమీ పెద్ద డెమీ, తాడ్వాయి మండలం, నిజామాబాద్, కామారెడ్డి, తెలంగాణ -503120 | 13/06/2024 | 453918.95 |
| జూబ్లీహిల్స్ | 103942511651 | గండ్ల వి సోహన్ | తండ్రి గండ్ల శ్రీనివాస్ | 3-8-22, కోటగల్లీ, నిజామాబాద్, తెలంగాణ - 503001 | 20/05/2024 | 49360.58 |

**వేలం తేది : 23.10.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్